ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:19.11.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రియో డి జెనీరోలో జరుగుతున్న జి20 సదస్సు సందర్భంగా బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, నార్వే, పోర్చుగల్, ఇండోనేషియా దేశాలతో సహా పలు దేశాల నేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు.
2. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు, జార్ఖండ్ లో రెండవ విడత శాసనసభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.
3. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ప్రతి కుటుంబానికి పక్కా గృహం ఉండాలనే కలను సాకారం చేస్తామని కేంద్ర గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ అన్నారు.
4. ఛత్తీస్‌గఢ్‌లో, CGPSC రిక్రూట్‌మెంట్ కుంభకోణానికి సంబంధించిన కేసులో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ ఛైర్మన్ తమన్ సింగ్ సోన్వానీని CBI అరెస్టు చేసింది.

**PM - BILATERALS**

బ్రెజిల్ రాజధాని రియో డి జెనీరోలో జరుగుతున్న జి 20 సదస్సు సందర్భంగా బ్రిటన్ , ఇటలీ, ఫ్రాన్స్, నార్వే, పోర్చుగల్, ఇండోనేషియా దేశాలతో సహా పలు దేశాల నేతలతో ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. పరస్పర సంబంధాలను మెరుగుపరచుకోవడం, బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. నరేంద్రమోదీ గత రాత్రి బ్రిట న్ ప్రధానమంత్రి కైర్ స్టార్మర్‌తో ఫలవంతమైన సమావేశాన్ని నిర్వహించారు. భారత్ , UK సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం పోస్ట్ లో

పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో , గ్రీన్ ఎనర్జీ, సెక్యూరిటీ, ఇన్నోవేషన్, టెక్నాలజీ వంటి రంగాలలో ఇరు పక్షాలు సన్నిహితంగా పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నాయని ఆయన అన్నారు. నరేంద్రమోదీ, ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోని తో ఒక ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు, ఇది రెండు దేశాల మధ్య రక్షణ , భద్రత, వాణిజ్యం, సాంకేతికత పరిజ్ఞానం రంగాలలో సంబంధాలను మరింతగా పెంచుకోవడంపై కేంద్రీకృతమై ఉంది. సంస్కృతి, విద్య, ఇతర రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై వారు చర్చించారు. ఈ చర్చల సందర్భంగా, దీర్ఘకాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెం పొందించుకోవడానికి ఉద్దేశించిన, భారతదేశం-ఇటలీ సంయుక్త వ్యూహాత్మక భాగస్వామ్య ప్రణాళిక 2025-29ని ఇరువురు నేతలు స్వాగతించారు. కాగా, మోదీ నార్వే ప్రభుత్వాధినేత జోనాస్ గహర్ స్టోర్‌ను కూడా కలిశారు. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బ్లూ ఎకానమీ రంగాలలో ఇరు దేశాల మధ్య పెట్టుబడి సంబంధాలు పెంచుకోవడంపై ఇద్దరు నేతలు చర్చించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో , పోర్చుగల్ ప్రధాన మంత్రి లూయిస్ మాంటెనెగ్రోతో కూడా నరేంద్రమోదీ ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు.

NSD

**PM GLOBAL ALLIANCE**

రియో డి జెనీరో జి 20 సదస్సులో ఆకలి, పేదరికానికి రూపు మాపడానికి ప్రపంచ కూటమిని ప్రారంభించినందుకు బ్రెజిల్ జి 20 అధ్యక్షత చొరవను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. ఈ సహకార చొరవ ఆహార భద్రతకు భరోసా , ప్రపంచవ్యాప్తంగా బలహీన వర్గాలను ఉద్ధరించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంద ని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. ఈ ప్రయత్నానికి భారతదేశం పూర్తి మద్దతునిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

NSD

**MANOHAR LAL - PMAYU-2.0**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ప్రతి కుటుంబానికి పక్కా గృహం ఉండాలనే కలను

సాకారం చేస్తామని కేంద్ర గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ అన్నారు. కొత్త ఢిల్లీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన- అర్బన్ 2.0 (PMAY-U 2.0)పై జాతీయ కార్యశాలలను మనోహర్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆర్థిక వ్యవస్థ, అనుబంధ రంగాలపై పథకం ప్రభావం 3 కోట్లకు పైగా ఉపాధి అవకాశాలను సృష్టించిందని అన్నారు. PMAY-U 2.0ను సమర్ధవంతంగా అమలు చేయడం, ఈ పథకం ప్రయోజనాలను చివరి మైలు రాయి వరకు చేర్చవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. వివిధ రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన అధికారుల ఈ పథకం కోసం చేసిన కృషిని మనోహర్ లాల్ ప్రశంసించారు. PMAY-U 2.0 పథకం ప్రస్తుతం అమలు దశలో ఉంది. ఈ పథకం కోసం 25 కంటే ఎక్కువ రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలు గృహ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఒక ఒప్పంద పత్రంపై సంతకం చేశాయి.

NSD

**MAHARASHTRA / JHARKHAND**

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు , జార్ఖండ్ లో రెండవ విడత శాసనసభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరగనుంది. అధికార బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తుండగా, మహా వికాస్ అఘాడి (MVA) రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావడం కోసం శాయాశక్తులా ప్రయత్నిస్తోంది . 2,086 మంది స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ 149 స్థానాల్లో, శివసేన 81 స్థానాల్లో , అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 59 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాయి. కాంగ్రెస్ 101 మంది అభ్యర్థులను , శివసేన (యుబిటి) 95 మంది , ఎన్‌సిపి (ఎస్పి) 86 మంది అభ్యర్థులను నిలబెట్టాయి. ఈనెల 23న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. జార్ఖండ్‌లో ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ దశలో 12 జిల్లాల్లోని మొత్తం 38 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి.

**NSD**

**AMIT SHAH-GUJARAT:**
గుజరాత్  గాంధీనగర్‌లోని రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయంలో అఖిల భారత పోలీస్ సైన్స్ కాంగ్రెస్ స్వర్ణోత్సవ  సమావేశాలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభి    స్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కూడా పాల్గొంటారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్న    అమిత్  షా ఈరోజు గుజరాత్‌లో జరిగే పలు కీలక కార్యక్రమాలకు హాజరుకానున్నారు. "రెండు రోజుల సదస్సులో న్యూ క్రిమినల్ లా      ఫోరెన్సిక్స్, టెక్నాలజీ వినియోగం, క్రిమినల్ న్యాయ వ్యవస్థలో  AI వినియోగం, విపత్తు ప్రమాదాన్ని తగ్గించడంలో పోలీసుల పాత్ర, పోలీసింగ్‌లో బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. సైబర్ మోసం      , దాదాపు జైళ్లలో రాడికలైజేషన్        సమస్య   ను పరిష్కరించడానికి వ్యూహాలను కనుగొనడం   పై  కూడా ఈ సదస్సు   లో చర్చిస్తారు.  ఈ కార్యక్రమంలో 250 మంది కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు, ఫోరెన్సిక్ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొంటారు. ఉదయం పోలీసు సైన్స్ ఎగ్జిబిషన్ కూడా నిర్వహి  స్తారు. అమిత్  షా గాంధీనగర్ పోస్టల్ స్టాంప్‌ను ప్రారంభిస్తారు.

NSD

**CHHATTISGARH-ARREST**
ఛత్తీస్‌గఢ్‌లో, CGPSC రిక్రూట్‌మెంట్ కుంభకోణానికి సంబంధించిన కేసులో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ ఛైర్మన్ తమన్ సింగ్ సోన్వానీని     CBI  అరెస్టు చేసింది. ఈ కుంభకోణానికి సంబంధించి ఓ ప్రైవేట్ స్టీల్ కంపెనీ డైరెక్టర్‌ను కూడా సీబీఐ అరెస్ట్ చేసింది.    ఛత్తీస్‌గఢ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మాజీ ఛైర్మన్ సోన్వానీ రిక్రూట్‌మెంట్‌లో తన బంధువులకు ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అప్పటి ఛైర్మన్ కుమారుడిని డిప్యూటీ కలెక్టర్‌గా , సోదరుడి కుమారుడిని డిప్యూటీ ఎస్పీగా , సోదరి కుమార్తెను లేబర్ ఆఫీసర్‌గా , కుమారుడి భార్యను డిప్యూటీ కలెక్టర్‌గా, ఆయన సోదరుడి కోడలుని ఎక్సైజ్ అధికారిగా నియమించినట్లు ఆరోపణలు నమోదయ్యాయి. సోన్వానీ బంధువులు సభ్యులుగా ఉన్న గ్రామీణ వికాస్ సమితి

ద్వారా 45 లక్షల రూపాయల లంచం ఇచ్చిన బజరంగ్ పవర్ అండ్ ఇస్పాట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ గోయల్‌ను కూడా సిబిఐ అరెస్టు చేసింది. ఛత్తీస్‌గఢ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష ద్వారా గోయల్ కుమారుడు శశాంక్ , కోడలు భూమిక కటారియాలను డిప్యూటీ కలెక్టర్లుగా నియామకాలు ఇచ్చేందుకు సోన్వానీ లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

NSD

**PAKISTAN HOTEL FIRE**

నిన్న కరాచీలోని టీమ్ హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో 2024-25 జాతీయ మహిళల ఒక రోజు క్రికెట్ టోర్నమెంట్‌ను కుదించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో , ఐదుగురు ఆటగాళ్లను హోటల్ నుండి ఖాళీ చేయించి , హనీఫ్ మహ్మద్ హై-పెర్ఫార్మెన్స్ సెంటర్‌కు తరలించారు. టోర్నమెంట్‌ను కుదించిన నేపథ్యంలో మొదటి రెండు జట్లు ఫైనల్‌లో తలపడాలని PCB నిర్ణయించింది. ఈ ఫైనల్ తేదీ, వేదికను నిర్ణీత సమయంలో ప్రకటిస్తారు.

NSD

**AYUSHMAN CARD:**

కొత్తగా ప్రారంభించిన ఆయుష్మాన్ వయో వందన కార్డుకు , 70 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు గల 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లను నమోదు చేసుకోవడంతో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లైంది. ఈ కార్డ్ ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద ఉచిత ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను పొందేందుకు వృద్ధులకు ఉపయోగపడుతుంది. అక్టోబరు 29న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన మూడు వారాల్లోనే ఈ మైలురాయిని సాధించినట్లు ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆయుష్మాన్ వయో వందన కార్డు కింద దాదాపు 4 లక్షల మంది మహిళలు నమోదు చేసుకున్నారు.

NSD

**ఢిల్లీ - కాలుష్యం**

ఢిల్లీ-NCR ప్రాంతంలో గాలి నాణ్యత మరింత క్షీణించింది. గత రాత్రి 10 గంటల సమయంలో సగటు వాయు నాణ్యత తీవ్రంగా పడిపోయిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో వాయుకాలుష్య సూచీ 500 స్థాయిగా నమోదయింది. ఢిల్లీలోని ఇందిరాగాంధి విమానాశ్రయం వద్ద 500, ద్వారకా సెక్టార్ 8 వద్ద 500, వజీర్‌పూర్ వద్ద 500, వివేక్ విహార్ 500, JLN స్టేడియం 498, ITO వద్ద వాయు కాలుష్యం 361 గా నమోదయ్యాయి.

NSD

**SHUKLA MP-II 19.11.2024**

**PM - BILATERALS**

Prime Minister Narendra Modi met leaders of several countries, including those from UK, Italy, France, Norway, Portugal and Indonesia, on the sidelines of the G20 Summit in Rio de Janeiro and discussed ways to improve and strengthen ties.

Mr Modi had a productive meeting with his British counterpart Keir Starmer last night. In a social media post, Mr Modi said, for India, the Comprehensive Strategic Partnership with the UK is of immense priority. He said, in the coming years, both sides are eager to work closely in areas such as green energy, security, innovation and technology. Mr Modi said, India and the UK also want to add strength to trade as well as cultural linkages.

Prime Minister Modi met French President Emmanuel Macron and complimented him on the successful hosting of the Paris Olympics and Paralympics earlier this year. Mr Modi said, they talked about how India and France will keep working closely in sectors including space, energy, AI and other such futuristic areas. He said, India and France will also work closely to enhance people-to-people linkages.

Mr Modi and his Italian counterpart Giorgia Meloni held a bilateral meeting which centred around deepening ties in defence, security, trade and technology between the two nations. In a social media post, Mr Modi informed that they also talked about how to boost cooperation in culture, education and other such areas. He said, India-Italy friendship can greatly

contribute to a better planet. During the talks, both leaders welcomed the India-Italy Joint Strategic Action Plan 2025-29 to further elevate and give impetus to the longstanding bilateral ties.

Mr Modi also also met his Norwegian counterpart Jonas Gahr Støre. The two leaders talked about how investment linkages between the nations can improve, particularly in renewable energy, green hydrogen and the blue economy. Closer cooperation in sectors including innovation and research were also discussed. The Prime Minister said, India's Arctic Policy has led to further cementing of India-Norway bilateral relations. The discussions also focused on ways to deepen India-Norway bilateral relations, particularly in trade and economic cooperation after the signing of India-European Free Trade Association-Trade and Economic Partnership Agreement. They also exchanged views on geopolitical issues.

Prime Minister Modi held a bilateral meeting with Indonesian President Prabowo Subianto. Their talks focussed on improving ties in commerce, security, healthcare, pharmaceuticals and in other areas. In a tweet, Mr Modi said, this year is special as the two countries are marking 75 years of India-Indonesia diplomatic relations.

Mr. Modi also had a bilateral meeting with the Prime Minister of Portugal, Luís Montenegro which focussed on adding more vigour to economic linkages between the two nations. Prime Minister Modi added that India cherishes the long-standing ties with Portugal. He said, sectors including renewable energy and green hydrogen offer many opportunities for more collaboration between the two countries. Mr. Modi highlighted that they also talked about strong defence relations, people-to-people linkages and other such subjects.

**CB/DIWAKER/ANUPAM/0438**

**SHUKLA MP-II 19.11.2024**

**PM GLOBAL ALLIANCE**

Prime Minister Narendra Modi has commended the initiative by the Brazilian G20 Presidency for launching the Global Alliance against Hunger and Poverty at the G20 Summit in Rio De Janeiro. In a social media post, Mr Modi said, this collaborative initiative marks a significant stride towards ensuring food security and uplifting vulnerable communities worldwide. He assured India's full support to this effort.

**CB/Diwaker/Suparna/0450**

**SHUKLA MP-I 19.11.2024**

**MAHARASHTRA, JHARKHAND-POLL ARRANGEMENT**

All arrangements have been put in place for assembly elections in Maharashtra tomorrow. Polling for all 288 seats will be held in a single phase in the state. While the ruling BJP-led Mahayuti alliance vying to retain power, Maha Vikas Aghadi (MVA) combine hoping for a comeback in the state. A total of 4,136 candidates are in the fray which include 2,086 independent contenders. The BJP is contesting in 149 seats, Shiv Sena 81, and Ajit Pawar-led NCP has fielded candidates in 59 constituencies. The Congress has fielded 101 candidates, Shiv Sena (UBT) 95, and NCP (SP) has put up 86 candidates. The counting of votes will be taken up on 23rd of November.

**<><><>**

Jharkhand is set to conduct the second phase of polling tomorrow with all the necessary arrangements in place to ensure smooth elections. A total of 38 constituencies across 12 districts will go to polls in this phase. Counting of votes will be done on 23rd November.

**SHUKLA::HK MP-I 19.11.2024**

**AMIT SHAH-GUJARAT VISIT**

Union Home Minister Amit Shah will inaugurate the golden jubilee edition of the All India Police Science Congress at Rashtriya Raksha University in Gandhinagar today. Chief Minister Bhupendra Patel will also participate in the event. Mr Shah, who is on a two-day visit to Gujarat, will also attend several key events in Gujarat today. This year's All India Police Science Congress is a milestone event that will discuss the future of Indian policing, global best practices, and technology-led reforms. We have a report:

**(V/C-APARNA KHUNT)**

***"The two-day conference will dwell upon issues pertaining to the use of forensics and technology in New Criminal Law, the use of AI in the criminal justice system, the role of police in disaster risk reduction and the future of blockchain technology in policing. The conference will also address the challenges in tracing money trail in cyber fraud and strategies to tackle radicalization in prisons. Nearly 250 participants from central and state police forces, forensic experts and academicians are expected to take part in the event. On the sidelines of the conference, a Police***

***Science Exhibition is also being organised. In the morning, Mr Shah will inaugurate the Gandhinagar Postal Stamp Exhibition Phila Vista at Dandi Kutir in Gandhinagar. In the afternoon, the Minister will inaugurate the Animal feed plant with a capacity of 800 metric tons at Sabar Dairy in Himmatnagar. APARNA KHUNT, AKASHVANI NEWS, AHMEDABAD."***

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0442**

**SHUKLA MP-I 19.11.2024**

**DELHI - POLLUTION**

The air quality in the Delhi-NCR region has deteriorated further, breaching the severe-plus level with an average Air Quality Index (AQI) of 494 as of 10 PM last night. According to the Central Pollution Control Board, some parts of the city has recorded the 500 AQI levels. Delhi's IGI Airport station was recorded at 500, Dwarka Sector 8 at 500, Wazirpur at 500, Vivek Vihar at 500, JLN Stadium at 498 and ITO at 361. In view of the increasing level of air pollution in the national capital, Lieutenant Governor of Delhi Vinay Kumar Saxena has directed the Delhi Government to implement staggered timings in all government offices. This order will be effective on all offices of Delhi Government and Municipal Corporation. Delhi Municipal Corporation offices will open from 8:30 am to 5 pm. Delhi Government offices will work from 10 am to 6:30 pm. This arrangement will remain in force till February next year. Meanwhile, Delhi Chief Minister Atishi announced that all classes in Delhi schools will be held exclusively online including for Class 10 and 12 from today. Delhi university will also conduct classes in online mode till Saturday.

**CB/ADARSH/AKSHIT/0456**

**SHUKLA MP-I 19.11.2024**

**MANOHAR LAL - PMAYU-2.0**

Union Minister for Housing and Urban Affairs Manohar Lal has said that the dream of every family of having a pucca roof over their heads will be fulfilled Under Pradhan Mantri Awas yojana 2.0. Inaugurating the national workshop on PM Awas Yojna- Urban 2.0 (PMAY-U 2.0) in New Delhi, Mr Lal said that the impact of the scheme on economy and allied sectors has created more than 3 crore estimated employment opportunities. He emphasized on effective implementation of PMAY-U 2.0

and responsive governance to ensure benefits reach the last mile, impacting every eligible family positively. Mr Lal also lauded the efforts of officials from various States and Union Territories, and said that the workshop will take them through the implementation model of the scheme that will hopefully make a difference in the society. Speaking on Affordable Rental Housing, the minister said, it has been introduced as a separate vertical for the first time in a housing scheme to provide adequate affordable rental accommodation to working women and industrial workers. PMAY-U 2.0 is currently in the implementation phase with more than 25 States and Union Territories having signed the Memorandum of Agreement with the Ministry of housing and urban affairs.

**CB/ADARSH/AMAN/0500**

**SHUKLA MP-I 19.11.2024**
**CHHATTISGARH-ARREST**

In Chhattisgarh, CBI has arrested former Chairman of State Public Service Commission Taman Singh Sonwani in a case related to CGPSC recruitment scam. CBI also arrested a Director of a private steel company in connection with the scam. Former Chairman of Chhattisgarh Public Service Commission Sonwani had allegedly favoured his relatives in the recruitment. The allegations include the appointment of the then chairman's son as a Deputy Collector, his brother's son as a Deputy SP, his sister's daughter as a Labor Officer, his son's wife as a Deputy Collector, and his brother's daughter-in-law as a District Excise Officer. The CBI also arrested Director of Bajrang Power and Ispat Ltd Shravan Kumar Goyal, who had allegedly paid bribe of 45 lakh rupees, through Gramin Vikas Samiti where Sonwani's relatives were members. It is alleged that the bribe was meant for the selection of Goyal's son Sashank and daughter-in-law Bhumika Kataria as deputy collectors through Chattisgarh Public Service Commission examination.

CB/**VIKALP SHUKLA, RAIPUR, MAIL/0508**

**PARAS NP-II 18.11.2024**
**PAKISTAN HOTEL FIRE**

The Pakistan Cricket Board (PCB) has decided to cut short the National Women's One-Day Tournament 2024-25, following a fire incident at the team hotel in Karachi today. At the time of fire incident, five players were evacuated from the hotel and relocated to the Hanif Mohammad

High-Performance Centre. After curtailing the tournament, the PCB has decided that the top two teams will face each other in the final, whose date and venue will be announced in due course.
<><>**CHIRAG/NET/0030 HRS**